క్లుప్తంగా

కిన్నెరసానిలో ఆర్‌డీఓ, ఉప కలెక్టర్

పాల్వంచరూరల్: పర్యాటక ప్రాంతమైన కిన్నెరసానిని భద్రాచలం ఆర్డీఓ కె.దామోదర్‌రావు, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్ జె.కార్తీక్ కుటుంబ సమేతంగా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీర్ పార్క్‌లోని చుక్కుల దుప్పులు, కిన్నెరసాని జలాశయాన్ని వీక్షించిన వారు రిజర్వాయర్‌లో బోటు షికారు చేశారు.

మొక్కల పంపిణీకి సిద్ధంగా ఉండాలి



మొండితోగులో నర్సరీని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి సూర్యనారాయణ

ఇల్లెందురూరల్: హరితహారం పథకంలో భాగంగా మొక్కల పంపిణీకి సిద్ధంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి సూర్యనారయాణ సూచించారు. మండలంలోని సుదిమళ్ల, మొండితోగు గ్రామపంచాయతీలను బుధవారం ఆయన సందర్శించారు. పంచాయతీలలో నర్సరీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమైనందను ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేసేందుకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ పథకం సర్వే పనులను పరిశీలించారు. ఎంపీఓ చిరంజీవి, కార్యదర్శులు మోజెస్, అజహర్ పాల్గొన్నారు.

మైనింగ్ స్టాఫ్ సమస్యలపై జీఎంకు వినతి



జీఎం దీక్షితులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో వివిధ గనుల్లో పనిచేస్తున్న మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు జీఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్సీ) బీఆర్ దీక్షితుల్ని కోరారు. బుధవారం ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జేఎంఈటీ) నుంచి ఓవర్‌మెన్ ప్రమోషన్, మైనింగ్ స్టాఫ్ చార్జీ అలవెన్స్ సమస్యలు, కార్మికుల వైద్య సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంస్థలో ఖాళీలు ఉన్నా కూడా సింగరేణి యాజమాన్యం వారికిచ్చిన ఆఫీస్ ఆర్డర్ గైడ్‌లైన్స్‌ను తుంగలో తొక్కి ఎనిమిదేళ్లుగా ప్రమోషన్ ఇవ్వకుండా షార్ట్‌ఫైరింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. సానుకూలంగా స్పందించిన జీఎం ఉన్నతాధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించండి



పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్‌తో మాట్లాడుతున్న కొత్వాల

పాల్వంచ: పట్టణంలో మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, అందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచలో పలు ఏరియాలకు మిషన్ భగీరథ పైపులైన్లు వేయకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలపడంతో బుధవారం పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్‌తో మాట్లాడారు. పలు ఏరియాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. పైపులైన్లు అన్ని ఏరియాలకు వేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. మిషన్ భగీరథ సూపర్‌వైజర్ వెంకటేశ్, వాటర్ సప్లై ఆపరేటర్ యూసఫ్, స్థానికులు ఎస్‌కె రెహ్మాన్, ఎస్‌కే.ఖాజా మెయినుద్దీన్, శ్రీదేవి, గడ్డికొప్పుల తిరుపతమ్మ పాల్గొన్నారు.

గణగణ.. బడి గంట మోగింది!

పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా బుధవారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పచ్చని తోరణాలతో అలంకరించి పండగ వాతావరణం కల్పించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు, అధికారులు హారతులు పట్టి స్వాగతం పలికారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులకు యూనిఫాం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వక్తలు మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రయత్నం చేస్తోందన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులతో బోధన, నోట్ బుక్స్, పుస్తకాలు పంపిణీ జరుగుతుందన్నారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందురూరల్: యూనిఫాం, పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ నాగరత్నమ్మ, ఉపాధ్యాయులు



ఇల్లెందు: బుక్స్, యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, పక్కన చైర్మన్ డీవీ



పాల్వంచరూరల్: అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీపీ



కేశవాపురంలో విద్యార్థులకు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న అధికారులు



జూలూరుపాడు: బచ్చలకోయగూడెంలో పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్న ఎంపీపీ సోనీ



గుండ్లరేవులో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన సిబ్బంది



టేకులపల్లి: ఎర్రాయిగూడెం ప్రాథమిక పాఠశాలలో యూనిఫాం అందజేస్తున్న ఉపాధ్యాయులు



సింగరేణి(కొత్తగూడెం): విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న హెచ్‌ఎం బాలాజీ



కొత్తగూడెంఅర్బన్: కూలీలైన్ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు



కొత్తగూడెంఅర్బన్: మేదరబస్తీ పాఠశాలలో బడిబాట ర్యాలీ

కళ దేవుడు ఇచ్చిన వరం..

కొత్తగూడెంరూరల్: పట్టణంలోని పీఆర్ ఫంక్షన్ హాల్‌లో నర్మద చిత్రం ప్రివ్యూ షోను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. మాట్లాడుతూ.. కళ దేవుడు ఇచ్చిన వరమని, కళాకారులు దైవాంశ సంభూతులని, తాను కూడా కళాశాల దశలో ఎన్నో నాటకాలు వేశానని, కళారంగం అంటే తనకెంతో ఇష్టమన్నారు. జిల్లాలోని కళాకారులతో నిర్మించిన నర్మద సినిమా సహజమైన వాతావరణంలో ఉందన్నారు. ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా, సింగరేణి రిటైర్డు జీఎం అందెల ఆనందరావు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రవీణ్, చిత్ర నిర్మాత ఆళ్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

రాఘవ, దర్శకులు సుధాకర్, సమర్పకులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, అలీశంకర్, తాండూర్ ధనరాజు, కలవల రాందాస్, పీక కృష్ణ, విల్సన్ బాబు, రవికుమార్, హరిలాల్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి

పాల్వంచరూరల్: నకిలీ విత్తనాలను విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, రైతుల పాత రుణాలను రద్దు చేయాలని, పంట బీమా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జె.రాంబాబు, వినోద, వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం..

పాల్వంచ: వాసవీ క్లబ్‌ల ద్వారా అనేక సంఘ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అంతర్జాతీయ వాసవీ క్లబ్ ఉపాధ్యక్షుడు గంగిశెట్టి జగదీశ్ కుమార్, వర్తక కన్వీనర్ చలవాది ప్రకాశ్ అన్నారు. వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ జూలూరి మణి, జిల్లా నాయకులు జూలూరి మల్లేశ్‌ల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శ్రీలక్ష్మి బ్లాంకెట్ హాల్‌లో సమావేశం నిర్వహించి సేవా కార్యాక్రమాల్లో చేసిన కృషికి గుర్తింపుగా పలు అవార్డులను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారికి తమవంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చలవాది రాజ్యలక్ష్మి, గూడెపు



వాసవీ క్లబ్ ప్రతినిధులను సన్మానిస్తున్న సభ్యులు

శ్రీనివాస్, మహంకాళి సాయి, ఉమాశంకర్, గుబ్బ దుర్గ, శ్యామల, స్వాతి, స్వప్న, వనజ, ఇందిరా, సుష్మ, భార్గవి, మనోహర్, సందీప్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఇల్లెందురూరల్: గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సత్వర చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సూర్యనారాయణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, వైద్యసిబ్బందితో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేపట్టాలని, నీరు నిల్వ ప్రదేశాలను గుర్తించి వెంటనే పూడ్చివేయాలని చెప్పారు. ఇక నుంచి ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే నిర్వహించాలని ఆదేశించారు. దోమలు పెరగకుండా ఆయిల్‌బాల్స్ నీటిలో వదలాలన్నారు. ప్రతీరోజు డ్రెయినేజీలో పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలలో నేటికీ మరుగుదొడ్లు నిర్మించుకోని కుటుంబాలను గుర్తించి వారి నుంచి దరఖాస్తులు తీసుకొని ఆన్‌లైన్ చేసి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్నందున హరితహారం పథకంలో భాగంగా మొక్కల పంపిణీ కోసం ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, ఎవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు చనిపోయిన చోట కొత్తవాటిని నాటాలని చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ ధన్‌సింగ్, వైద్యాధికారులు డాక్టర్ కల్పన, డాక్టర్ లోహిత, ఎంపీఓ చిరంజీవి, ఈజీఎస్ ఏపీఓ శంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సూర్యనారాయణ

పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించండి



ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లు

టేకులపల్లి: పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని మధ్యాహ్న భోజన వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వర్కర్లు ధర్నా నిర్వహించారు. కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఆరునెలల నుంచి గుడ్డు బిల్లులు, వేతనాలు రావడం లేదని అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామని, చాలా ఇబ్బందిగా ఉందని వర్కర్లు వాపోయారు. పాఠశాలలు తిరిగి ప్రారంభం అయిన నేపథ్యంలో మెనూ ప్రకారం వంటలు ఎలా చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేత కడుదుల వీరన్న, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల అధ్యక్షురాలు ఈసం రాణి, ఈసం నాగలక్ష్మి, ఎం.మహేశ్వరి, మంగి, పొట్టెమ్మ, రమణ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

కమిటీలో పేర్లు తొలగించాలి..

కొత్తగూడెంఅర్బన్: 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి పేరుతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలో అనుమతి లేకుండా లెటర్ హెడ్‌లో పేర్లు ప్రచురించారని, ఆ కమిటీకి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సమరయోధుల సంఘానికి ఎటువంటి సంబంధం లేదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.శాంతిరామ్ తెలిపారు. బుధవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ కమిటీ నుంచి పేర్లు తొలగించకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చింతల చెర్వు గెర్షోము, దాచేపల్లి వెంకటేశ్వర్లు, బండి



మాట్లాడుతున్న శాంతిరామ్

నర్సయ్య, కనకయ్య, రామారావు, బలరాంసింగ్, దూడల బుచ్చయ్య, అనంతరెడ్డి, సూర్యప్రకాష్‌రావు, ఆవుల కృష్ణ, ఉపేందర్ పాల్గొన్నారు.

నేడు సంత వేలంపాట

టేకులపల్లి: టేకులపల్లి మండల కేంద్రంలో టేకులపల్లి, గోలియాతండా గ్రామ పంచాయతీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న వారాంతపు సంత వేలంపాట గురువారం ఉదయం11 గంటలకు టేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి ఎల్.కిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ఉదయం 10.30 గంటల లోపు రూ.50వేలు డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. సంత కాలపరిమితి 15.06.2024 నుంచి 31.03.2025 వరకు ఉంటుందని, వేలం దక్కించుకున్నవారు అదేరోజు సాయంత్రం 5 గంటల లోపు మొత్తం నగదును చెల్లించాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు.

గోవధను అరికట్టాలి



డిప్యూటీ కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పాల్వంచ: గోవుల అక్రమ రవాణా, వధను అరికట్టాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు కోరారు. బుధవారం డిప్యూటీ కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో గోవుల అక్రమ రవాణా పెరిగిందని, విదేశాలకు సైతం గోమాంసం ఎగుమతి అవుతోందన్నారు. హిందువులు పవిత్రంగా పూజించే గోసంతతి అంతరించి పోకుండా చూడాలన్నారు. గోనిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ ఓరుగంటి సురేశ్‌కుమార్, ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గంగాధర సీత, చిట్టెంశెట్టి లక్ష్మయ్య, భూక్యా మోహన్, తోట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జలగం వెంగళరావు వర్ధంతి

సుజాతనగర్: జలగం అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న జలగం అభిమానులు

కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి



పీఓకు వినతిపత్రం అందజేస్తున్న డ్రైవర్లు

టేకులపల్లి: సింగరేణి అంబులెన్స్ డ్రైవర్‌ని అకారణంగా చితకబాదిన టేకులపల్లి కానిస్టేబుల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి డ్రైవర్లు అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం కేటీసీలో పని చేస్తున్న డ్రైవర్లు నల్లబ్యాడ్జి ధరించి పీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి పీఓకు వినతిపత్రం అందజేశారు. పేషంట్ కోసం వెళ్లిన కేటీసీ అంబులెన్స్ డ్రైవర్ తాటి భిక్షంను కానిస్టేబుల్ విచక్షణారహితంగా కొట్టడం సరైంది కాదన్నారు. ఎవరో ఏమిటో తెలుసుకోకుండా, తాను సింగరేణి అంబులెన్స్ డ్రైవర్‌ని, అధికారులు పంపితే పేషంట్ కోసం వచ్చానని చెబుతున్నా వినకుండా కానిస్టేబుల్ తన ప్రతాపం చూపించాడని డ్రైవర్లు వాపోయారు. సింగరేణి అధికారులు చొరవ తీసుకుని ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్, డ్రైవర్లు పాల్గొన్నారు.

నాలుగు బైక్‌లు స్వాధీనం

జూలూరుపాడు: పాపకొల్లులో బుధవారం రాత్రి పోలీసులు కార్డన్ సెర్చ్ చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బైక్‌ల ఒరిజనల్ సర్టిఫికెట్లు చూపిస్తే తిరిగి సంబంధిత వ్యక్తులకు ఇస్తామని, లేని పక్షంలో దొంగ బైక్‌లుగా గుర్తించాల్సి ఉంటుందని సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ జీవన్ రాజు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

ఇల్లెందురూరల్: మండలంలోని లచ్చగూడెం గ్రామపంచాయతీ కొమ్ముగూడెం గ్రామ సమీపంలో బుధవారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ప్రకాష్‌కు చెందిన పొలం దున్ని ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ రోడ్డు పక్కన పొలంలోకి పల్టీ కొట్టడంతో డ్రైవర్ జయరాజు, రైతు ప్రకాష్‌లకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఇల్లెందు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మంకు సిఫారసు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.





గాయపడిన రైతు ప్రకాష్, డ్రైవర్ జయరాజు